## ప్రజల మాట ప్రగతి బాట

# రామగుండం నియోజకవర్గం



కోల్‌సిటీ : మేనిఫెస్టో వివరిస్తున్న 13వ డివిజన్ కార్పొరేటర్ రాకం లతా దామోదర్



జ్యోతినగర్ (రామగుండం) : ప్రచారం చేస్తున్న నగర పాలక కో-ఆప్షన్ సభ్యురాలు, మహిళలు

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన

- దళితుల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపుతున్నది కేసీఆరే
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



కోల్‌సిటీ : మద్దతు ప్రకటిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

కోల్‌సిటీ, నవంబర్ 1: దేశంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నది సీఎం కేసీఆరేనని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బీఆర్‌ఎస్‌కు మద్దతుగా భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడారు. దళితుల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత దళితుల అభ్యున్నతికి పాటు పడుతున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. అందుకు నిదర్శనంగా హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతోపాటు 143 అడుగుల అతి పెద్ద విగ్రహాన్ని నిర్మించారన్నారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు ఆగం కావద్దన్నారు. దళితులంతా ఏక తాటిపైకి వచ్చి మద్దతు పలకడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేశ్, బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, నాతరి రాయమల్లు, మంథని లింగయ్య, బూడిద మహేందర్, దుబాసి బొందయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, రవికుమార్, రాజేశ్, శశిభూషణ్, రామస్వామి, నారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**చందర్ గెలిచాకే... డివిజన్ అభివృద్ధి**

కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతే 13 డివిజన్ అభివృద్ధి చెందిందని కార్పొరేటర్ రాకం లతా దామోదర్ తెలిపారు. రూ.30లక్షలతో కమ్యూనిటీ హాలు మంజూరు కాగా, నిర్మాణ పూర్తి కావొచ్చిందని, నీటి ట్యాంక్ నిర్మాణం పూర్తయ్యిందని, రోడ్లు, డ్రైనేజీలతో ఇబ్బందులు తొలగిపోయాయని స్పష్టం చేశారు. కోరుకంటి చందర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని, మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. గోదావరిఖని విఠల్ నగర్‌లో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని, మరోసారి రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని చెబుతున్నారన్నారు. గత ప్రజాప్రతినిధులు తమ డివిజన్‌ను పట్టించుకున్న పాపాన పోలేదని, డివిజన్ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాకం దామోదర్, మహిళా విభాగం నాయకులు ఉన్నారు.

**ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేసింది కేసీఆరే**

జ్యోతినగర్, నవంబర్ 1: ముస్లింల సంక్షేమం, అభ్యున్నతికి పెద్దపీట వేసింది సీఎం కేసీఆర్ ప్రభుత్వమేనని, ఈ ఎన్నికల్లో ముస్లింలు అంతా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలని నగర పాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను కోరారు. 4వ డివిజన్ పీకే రామయ్య కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను గడప గడపకూ వెళ్లి అవగాహన కల్పించారు. ముస్లిం యువతుల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా సాయం అందిస్తున్నది సీఎం కేసీఆర్ ఒక్కరేనన్నారు. ఈ ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను మళ్లీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో మసీదుల అభివృద్ధికి కూడా ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు. పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు షాహేదా ఆధ్వర్యంలో పట్టణంలోని 1,20,21,22 డివిజన్లలో బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన మహిళా ప్రతినిధులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో నాయకులు మూల విజయారెడ్డి, కౌశిక లత, కన్నూరి సతీశ్, సరిత, కనకలక్ష్మి, సిరంశెట్టి శ్రీనివాస్, గంగాధర్, సాజిద్, వేణుగోపాల్ తదితరులున్నారు

## ఓటు హక్కుపై కళాజాత బృందం అవగాహన

జ్యోతినగర్(రామగుండం), నవంబర్ 1: ఓటు హక్కుపై ప్రజలను చైతన్యపరిచేందుకు రామగుండంలో ఓటరు చైతన్యరథం, కళాజాత బృందం బుధవారం అవగాహన కల్పించింది. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు నమోదుపై పాటల పాడుతూ అవగాహన కల్పించారు. రామగుండం రైల్వేస్టేషన్, మజీద్ టర్నింగ్, ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఇక్కడ స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూప, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు దయ నర్సింగ్, ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, బుర్ర శంకర్‌గౌడ్, సానకొండ రవీందర్, జిన్న రమ, జక్కుల స్వప్న, ఉప్పు స్పందన, తదితరులు ఉన్నారు.

## 3,4న హెచ్‌ఎంఎస్ శిక్షణ తరగతులు

జ్యోతినగర్, నవంబర్ 1: కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్‌కోడ్‌లతో తలెత్తుతున్న సమస్యలు, వాటి ప్రభావంపై ఈ నెల 3, 4 తేదీల్లో బెంగుళూరులోని గేట్ హోటల్‌లో హెచ్‌ఎంఎస్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సీహెచ్ ఉపేందర్ తెలిపారు. జర్మనీకి చెందిన ఎఫ్‌ఈఎస్(ఫ్రెడ్రిక్ ఎబెర్ట్ షెటుంగ్) సంస్థ సహకారంతో హెచ్‌ఎంఎస్ అనుబంధ ఎంకేఐ(మునిబెన్‌కారా ఇన్‌స్ట్యూట్) సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతులకు హెచ్‌ఎంఎస్ ప్రతినిధులు 25మంది పాల్గొంటున్నట్లు తెలిపారు. తరగతులకు స్థానికంగా సీహెచ్ ఉపేందర్‌తో పాటు కే సంజీవరావు, జీ మల్లేశ్ యాదవ్, ఎస్ వెంకటేశ్, రాజు హాజరుకానున్నారు.

## కాంగ్రెస్ హత్యారాజకీయాలు మానుకోవాలి



ఆర్‌ఐకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పాలకుర్తి, నవంబర్ 1: కాంగ్రెస్ పార్టీ హత్యారాజకీయాలను మానుకోవాలని బీఆర్‌ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్ అన్నారు. మెదక్ ఎంపీ కొత్తప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట బుధవారం ప్రజాప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌ఐ భానుకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాష్ట్రంలో శాంతియుత వాతావరణానికి విఘాతం కల్గించి అలజడులు సృష్టించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. హత్యాయత్నానికి పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకావాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో వైస్‌ఎంపీపీ ఎర్రం స్వామి, సర్పంచ్‌లు కోలలత, మల్లెత్తుల శ్రీనివాస్, దుర్గం జగన్, లక్ష్మీపతి, కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, డైరెక్టర్ గూళ్ల శ్యాం తదితరులున్నారు.

## నామినేషన్ ఫారం సంపూర్ణంగా పూరించాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

జ్యోతినగర్, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు నామినేషన్ ఫారం, అఫిడవిట్‌లో ప్రతి కాలమ్‌ను సంపూర్ణంగా పూరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్ సూచించారు. ఎన్టీపీసీలోని జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం రామగుండం నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని అదనపు కలెక్టర్, నియోజవర్గ రిటర్నింగ్ అధికారి జే అరుణశ్రీతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నామినేషన్ల ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ నెల 3 నుంచి 10వరకు రిటర్నింగ్ కార్యాలయంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో సకాలంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయాలని సూచించారు. అభ్యర్థులు నామినేషన్‌కు వచ్చే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు చేయరాదని సూచించారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థుల సహాయనికి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని వివరించారు. నామినేషన్ పత్రాలను పరిశీలించి సమర్పించాల్సిన పెండింగ్ డ్యాక్యుమెంట్ల వివరాలను తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థుల ప్రమాణాలను పరిశీలించారు. ఉన్నతి కార్యక్రమాన్ని పాఠశాలలో పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

- మీడియా వర్క్‌షాప్‌లో రామగుండం సీపీ



మాట్లాడుతున్న సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 1: రామగుండం కమిషనరేట్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావణంలో సజావుగా నిర్వహిచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ రెమో రాజేశ్వరి తెలిపారు. కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాలజిల్లాల విలేకర్లతో ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన మీడియా వర్కుషాప్‌లో సీపీ మాట్లాడారు. సజావుగా ఎన్నికల నిర్వహణకు పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. కమిషనరేట్ పరిధిలో తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదు పూర్తి స్థాయిలో కమిషనరేట్ పరిధిలో ఉన్నట్లు తెలిపారు. ఇందులో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిటమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నియమాలపై ప్రజలకు జర్నలిస్టులు అవగాహన కల్పించాలన్నారు. తప్పుడు వార్తలు రాయవద్దని, కచ్చితమైన సమాచారంతోనే వార్తలు రాయాలని జర్నలిస్టులను కోరారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలకు అనుమతులు తప్పనిసరిగా పేర్కొన్న సీపీ ఇందుకుగాను సీ విజిల్, సువిధ, ఎంకూర్, ఇతర యాప్‌ల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకట నుంచి కమిషనరేట్‌లో ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు స్వాధీన పరుచుకున్న నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర సామాగ్రి వివరాలను వెల్లండించారు. ఇక్కడ పెద్దపల్లి, మంచిర్యాల్ డీసీపీలు, ఏసీపీలు ఉన్నారు.

## యోగాసన పోటీల్లో తేజస్వినికి గోల్డ్ మెడల్

జ్యోతినగర్, నవంబర్ 1: ఎన్టీపీసీలోని సెయింట్‌క్లేర్ పాఠశాల 8వ తరగతి విద్యార్థి, ఎన్టీపీసీ ఉద్యోగి పోషన్న కుమార్తె తేజస్విని యోగాసన స్పోర్ట్స్ ఫర్ అల్(ఎస్ఎఫ్ఏ) చాంపియన్‌షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. బుధవారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఎస్ఎఫ్ఏ నిర్వహించిన చాంపియన్‌షిప్ పోటీల్లో తేజస్విని 14 ఏండ్ల విభాగంలో అత్యంత ప్రతిభ చూపి గోల్డ్ మోడల్ సాధించింది. తేజస్విని మోడల్ సాధించిడంపట్ల యోగా కోచ్ విజయ్‌కుమార్, తల్లిదండ్రులు ఎన్టీపీసీ పోషన్న మాధవి, తోటి యోగా క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.